జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 14 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 7

## మావోయిస్టుల స్మారక స్తూపం కూల్చివేత



**చర్ల, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్ గఢ్ లోని కాంకేర్ లో నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో భద్రతా దళాలు మరో ప్రధాన ఆపరేషన్ నిర్వహించాయి. కాంకేర్ జిల్లాలోని పార్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెకల్ అడవిలో నక్సలైట్లు నిర్మించిన 14 అడుగుల ఎత్తైన అమరవీరుల స్మారక చిహ్నాన్ని 47 బెటాలియన్ బి ఎస్ ఎఫ్ , పఖంజూర్ సైనికులు కూల్చివేసారు. ఒకపక్క భారీ వర్షాలు కష్టతరమైన రోడ్లు ఉన్నప్పటికీ, సైనికులు వాలర్ నది అనేక వాగులను దాటి వట్టేకల్, పారలంస్పి గ్రామ లోతైన అడవులకు చేరుకుని ఈ ఆపరేషన్ ను పూర్తి చేశారు. పెట్రోలింగ్ చేస్తున్నప్పుడు, సైనికులు చనిపోయిన నక్సలైట్ నాగేష్ స్మారక చిహ్నాన్ని కనుగొన్నారు, దానిని వెంటనే భద్రతా బలగాలు కూల్చివేశాయి.




- సెలవు పెడితే తప్పని తిప్పలు
- ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో రక్త నమూనాలు సేకరిస్తున్న వార్డు అసిస్టెంట్
- గత 10ఏళ్లుగా కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ తో నెట్టుకొస్తున్న వైనం!
- సీజనల్ జ్వరాల వల్ల రక్త పరీక్షలలకు పాట్లు
- ప్రత్యామ్నాయం లేకపోవడమే కారణమా!
- ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయి ల్యాబ్ టెక్నీషియన్ ను నియమించరూ!

## పూర్తి స్థాయి ల్యాబ్ టెక్నీషియన్ లేక ఇక్కట్లు



2 లో..

సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా హాస్పిటల్ లో పూర్తిస్థాయి ల్యాబ్ టెక్నీషియన్ లేక కార్మికులు, కార్మిక కుటుంబాలు అనేక ఇక్కట్లు పడుతున్నారనేది వాస్తవం. ఉన్న ఒక్క కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ సెలవు పెడితే రోగుల తిప్పలు వర్ణనాతీతమని తెలుస్తుంది. సాధారణంగా ఒక ల్యాబ్ టెక్నీషియన్ కు ప్రత్యామ్నాయంగా మరో ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో ఉంటే వివిధ రకాల పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కానీ ఇల్లందు సింగరేణి వైద్యశాలలో ఒకే ఒక్క కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ ఉండడంతో, అత్యవసర సమయంలో వారు సెలవు పెడితే కార్మికులు, కార్మిక కుటుంబాలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

● ఇల్లందు, ప్రజాజ్యోతి

## వర్ష బీభత్సం

- పలుచోట్ల కుండపోత...
- నీట మునిగిన గ్రామాలు... నిలిచిన రాకపోకలు
- వాగులో పడి ఇద్దరు మహిళలు గల్లంతు
- నేడు కూడా భారీ వర్షాలని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో బెంబేలెత్తుతున్న ప్రజలు, రైతులు



2 లో..

## ప్రజల పక్షాన కాంగ్రెస్ పరిపాలన

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- బీఆర్ఎస్ వైఫల్యాలపై చురకలు
- గ్రామస్థాయిలో కాంగ్రెస్ అభివృద్ధిపై MLA సమీక్ష
- చెగర్శలలో 110 కుటుంబాలు కాంగ్రెస్ లోకి చేరిక.

**పినపాక, సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శనివారం పినపాక మండలం చెగర్శల గ్రామంలో జరిగిన పార్టీ చేరికల ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కట్టుబడి ఉందన్నారు. “ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను క్రమబద్ధంగా అమలు చేస్తున్నాం. గతంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్నా ప్రజలకు నష్టమే మిగిల్చిన బీఆర్ ఎస్ పార్టీకి ఇప్పుడు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అసహనంగా మారాయి,” అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

**ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అభివృద్ధిపై దృష్టి**

చెగర్శల గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 17 ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. రెండో విడతలో ఇల్లు లేని ప్రతి అర్హునికి గృహాలు అందిస్తామని హామీ ఇచ్చారు. “ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం అంటూ రాష్ట్రంలో లేదు. గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అందుకోలేని

మిగతా 2 లో...





## ఎన్కౌంటర్ మావోయిస్టులు గుర్తింపు

- మృతి చెందిన మావోయిస్టుల పై 16 లక్షల రివార్డ్
- ఆయుధాలు పేలుడు పదార్థాలు స్వాధీనం





2 లో...

# ఎన్కౌంటర్ మావోయిస్టులు గుర్తింపు

**చర్ల, సెప్టెంబర్ 13:(ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో భద్రతా దళాలు ఒక్కొక్కరికి ఎనిమిది లక్షల రివార్డ్ కలిగిన ఇద్దరు నక్సలైట్లను హతమార్చాయి. ఎన్కౌంటర్ స్థలం నుండి ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నాయి.బీజాపూర్ జిల్లాలోని నైరుతి ప్రాంతంలో నక్సలైట్ క్యాడర్ల కార్యకలాపాల గురించి విశ్వసనీయ సమాచారం ఆధారంగా డీఆర్జీ బీజాపూర్ బృందం సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిందని బీజాపూర్ పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. ఈ ఆపరేషన్ సమయంలో, సెప్టెంబర్ 12 ఉదయం పోలీసు బలగాలకు మావోయిస్టుల మధ్య అడపాదడపా ఎదురుకాల్పులు జరిగాయి. ఎన్కౌంటర్ తర్వాత ఎన్కౌంటర్ స్థలంలో సెర్చ్ చేస్తున్నప్పుడు 303 రైఫిల్, 12 బోర్ గన్, పేలుడు పదార్థాలు నిషేధిత నక్సలైట్ సంస్థకు చెందిన ఇతర వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమికంగా మరణించిన మావోయిస్టులను బెడ్సెట్ ఇంద్రావతి ప్రాంత నివాసి హిడ్మా పోడియం (34 సంవత్సరాలు), పోస్ట్ పీ పీ సి ఎం కంపెనీ నంబర్ 1, ప్లాటూన్–1 సభ్యురాలు , మున్నా మడ్కం (25 సంవత్సరాలు), కటేకల్యాణ్ జిల్లా దంతేవాడ నివాసి, పోస్ట్ కంపెనీ నంబర్ 2, ప్లాటూన్–1 సభ్యురాలుగా గుర్తించారు. వారిద్దరిపై ఒక్కొక్కరికి రూ.8 లక్షల రివార్డు ప్రకటించారు. ఒక .303 రైఫిల్, ఒక మ్యాగజైన్, నాలుగు లైవ్ రౌండ్లు, పన్నెండు బోర్ గన్, నాలుగు లైవ్ రౌండ్లు, బ్యాటరీ, కార్డెక్స్ వైర్, స్కానర్ సెట్, మావోయిస్టు సాహిత్యం మావోయిస్టు సామగ్రిని ఎన్కౌంటర్ స్థలం నుండి స్వాధీనం చేసుకున్నారు.

# ప్రజల పక్షాన కాంగ్రెస్ పరిపాలన



(మొదటి పేజీ తరువాయి…)

లక్ష్యాలను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సాధిస్తోంది," అన్నారు.

**బీఆర్ఎస్, బీజేపీపై విమర్శలు**

కల్వకుంట్ల ఫ్యామిలీలో విభేదాలు మొదలయ్యాయని, బీఆర్ఎస్ పార్టీకి ఇక భవిష్యత్తు లేదని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. "కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలే స్వరం చేశారనే ఆరోపణలు చేయడం, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత బీఆర్ ఎస్ పార్టీదే. ధనిక రాష్ట్రాన్ని అప్పులలో కూరుకుపోయేలా చేసిన పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి," అని మండిపడ్డారు.

**23 గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ విజయాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలోని 23 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. "పార్టీకి అండగా నిలిచిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం. కొత్తగా చేరినవారూ, ఇప్పటికే పనిచేస్తున్న కార్యకర్తలూ సమన్వయంతో పని చేయాలి," అన్నారు.

**110 కుటుంబాలు కాంగ్రెస్ లోకి చేరిక**

ఈ సమావేశంలో చెగర్శల గ్రామానికి చెందిన 110 కుటుంబాలు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వీరికి ఎమ్మెల్యే స్వయంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ఆకర్షితులై భారీగా ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, మాజీ వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, ఉడుముల లక్ష్మీరెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి , కొర్సా ఆనంద్, గుడిబండ మధుసూదన్ రెడ్డి, బోడ రమేష్, పరిమి వెంకటేశ్వరరావు, బండారు సాంబశివరావు, పొనగంటి మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# పూర్తి స్థాయి ల్యాబ్ టెక్నీషియన్ లేక ఇక్కట్లు

**ఇల్లందు, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి:** సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా హాస్పిటల్ లో పూర్తిస్థాయి ల్యాబ్ టెక్నీషియన్ లేక కార్మికులు, కార్మిక కుటుంబాలు అనేక ఇక్కట్లు పడుతున్నారనేది వాస్తవం. ఉన్న ఒక్క కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ సెలవు పెడితే రోగుల తిప్పలు వర్ణనాతీతమని తెలుస్తుంది. సాధారణంగా ఒక ల్యాబ్ టెక్నీషియన్ కు ప్రత్యామ్నాయంగా మరో ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో ఉంటే వివిధ రకాల పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కానీ ఇల్లందు సింగరేణి వైద్యశాలలో ఒకే ఒక్క కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ ఉండడంతో, అత్యవసర సమయంలో వారు సెలవు పెడితే కార్మికులు, కార్మిక కుటుంబాలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ క్రమంలో ఈనెల 13 (శనివారం) వ్యక్తిగత కారణాల వల్ల కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ సెలవు పెట్టడంతో, వారి స్థానంలో వార్డు అసిస్టెంట్ వైద్యశాలకు వచ్చేవారి వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించడం గమనార్హం. మీరెందుకు రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేస్తున్నారని అడుగగా సైలెంట్ గా ఉండడం విశేషం. ప్రధానంగా ఇల్లందు సింగరేణి వైద్యశాలలో గత 10 ఏళ్లుగా పూర్తి స్థాయి ల్యాబ్ టెక్నీషియన్ నియమించకపోవడంతో కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ తో ఏళ్ల తరబడి నెట్టుకురావాల్సిన పరిస్థితి నెలకొందని కార్మికులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, జ్వరాలు వ్యాపిస్తున్న తరుణంలో ఇలా ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడం వల్ల వివిధ రకాల పరీక్షలకు ఎన్నో పాట్లు తప్పడం లేవని కార్మిక కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఒకవేళ ల్యాబ్ టెక్నీషియన్ స్థానంలో వార్డు అసిస్టెంట్ రక్త పరీక్ష నమూనాలు సేకరించి, పరీక్షలు చేస్తే కచ్చితంగా రిపోర్ట్ వస్తుందో రాదో తెలియని పరిస్థితి. అంతేకాకుండా రక్త పరీక్ష రిపోర్ట్ కొంచెం తేడా వచ్చిన సదరు పేషంట్ తీవ్ర ఆందోళనకు గురి అయ్యే పరిస్థితి లేకపోలేదు. ఇలా ప్రత్యామ్నాయంగా మరో ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడం వల్లనే ఇలా జరుగుతుందని, ఉన్నతాధికారులు జర స్పందించి ఇల్లందు సింగరేణి వైద్యశాలలో పూర్తి స్థాయి ల్యాబ్ టెక్నీషియన్ తో పాటు వైద్యశాలలో ఖాళీగా ఉన్న సిబ్బందిని సైతం నియమించి, కార్మికులు, కార్మిక కుటుంబాల ఆరోగ్య సమస్యలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు కార్మికులు కోరుతున్నారు.



## సెప్టెంబర్ నెలలో సిబ్బందిని నియమిస్తాం :

**డా. కిరణ్ రాజ్ కుమార్, సింగరేణి సీయంఓ, కొత్తగూడెం**



సింగరేణి వ్యాప్తంగా ఉన్న సిబ్బందిని సెప్టెంబర్ నెలఖారు వరకు నియమిస్తాం. సింగరేణి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం అయ్యాక అన్ని విభాగాల సమస్యలు తీరుతాయి. వాస్తవానికి ఏప్రిల్, మే నెలలోనే సిబ్బంది నియామకం జరగాల్సి ఉన్నప్పటికీ రూల్ అఫ్ రిజర్వేషన్ వల్ల కొంత కాలయాపన జరిగింది. సింగరేణి వ్యాప్తంగా డాక్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్, ఎక్స్ రే టెక్నీషియన్, నర్సు, వార్డు బాయ్, వార్డు అసిస్టెంట్, స్కావెంజర్ లతో పాటు మిగిలిన విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది. సీజనల్ వ్యాధులు, జ్వరాల వల్ల సిబ్బంది వైద్యశాలల్లో అప్రమత్తంగా ఉండాలి. వైద్యశాలకు వచ్చే వారి పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ, వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకోని సరైన పరీక్షలు నిర్వహించి, మందులను ఇవ్వాలని కోరారు.





# వర్ష బీభత్సం ...

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి:** నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. శనివారం అనేక ప్రాంతాల్లో వర్షం కుండపోతగా కురవడంతో పలు గ్రామాలు జలమయమయ్యాయి. మండలం లోని గోపన్నగూడెం కావడి గుండ్ల గ్రామాల మధ్యనున్న గుబ్బల మంగమ్మ వాగు ఒక్కసారిగా ఉధృతి దాల్చడంతో పత్తిపంటలో కూలీ పనికి వెళ్లిన 5గురు కూలీలు ఒక్కసారిగా ఉధృతి పెరిగిన వాగును అంచనా వేయలేక వరద నీటి ప్రవాహంలో చిక్కుకున్నారు. ముగ్గురు మహిళలు సురక్షితంగా బయటపడగా ఇద్దరు మహిళలు వాగు ఉధృతికి కొట్టుకుపోయారు. మహిళల ఆచూకీ లభించ లేదు గల్లంతైన వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జీలుగుమిల్లి మండలం పూచికపాడు గ్రామానికి చెందిన పాలడుగుల చెన్నమ్మ 50 సంవత్సరాలు, పచ్చితల వరలక్ష్మి 55 సంవత్సరాలుగా తోటి కూలీలు చెపుతున్నారు.
వర్షం భారీగా కురుస్తుండడం వరద ఉధృతి తగ్గకపోవడంతో అధికారులు చేపడుతున్న సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుంది.

**››› నీట మునిగిన గ్రామాలు... నిలిచిన రాకపోకలు**

మండలంలోని శనివారం కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాలు నీట మునిగాయి. అశ్వారావుపేట నుండి వాగోడ్డుగూడెం, రామన్నగూడెం వెళ్లే రహదారికి పెద్ద చెరువు అలుగు పారడంతో లోతట్టు వంతెన నుండి రాకపోకలు నిలిచిపోయాయి. కన్నాయిగూడెం కొత్త కన్నాయిగూడెం గ్రామాల మధ్యనున్న మద్దివాగు పొంగడంతో ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కావడిగుండ్ల గ్రామానికి మధ్యలో వాగులు, వంకలు ఉధృతి దాల్చడంతో నాలుగు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, పూచికపాడు రాసన్నగూడెం గ్రామాల మధ్య రోడ్డుపై వరద ప్రవాహం ప్రమాదస్థాయిలో వరదరావడంతో సుమారు 8 గ్రామాలకు రాకపోకల నిలిచిపోయాయి. మండలంలోని నారంవారిగూడెం, గుర్రాల చెరువు, మల్లాయిగూడెం గ్రామాలలో వరద దాటికి రోడ్లు, ఇల్లు జలమయమయ్యాయి. వాగులు పొంగిపొరలడంతో శ్రీ గుబ్బల మంగమ్మతల్లి ఆలయానికి వెళ్లే రహదారిని మూసివేశారు. నేడు కూడా భారీవర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





# సింగరేణిలో అవినీతి గురించి కవిత మాట్లాడటం హాస్యస్పదం



**ఇల్లందు, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి:** సింగరేణిలో అవినీతి గురించి కవిత మాట్లాడటం హాస్యస్పదంగా ఉందని ఐఎన్టీయుసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నట్టు ఐఎన్టీయుసీ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న టీబిజికెఎస్ యూనియన్ నాయకులు గత 10 ఏళ్ళు సింగరేణిని వంచించి, కార్మికుల రక్తం పీల్చారని ఆరోపించారన్నారు. కోల్ బెల్ట్ వ్యాప్తంగా కార్మికులు ప్వటి వారి పార్టీ ఎమ్మెల్యే, యంపిలను చిత్తుగా ఓడించి గత గుర్తింపు సంఘం ఎన్నికల్లో మీ యూనియన్ ను కనీసం పోటీ చేయని పరిస్థితికి తీసుకవచ్చారన్న విషయంఅప్పుడే మరచిపోయారా అని ప్రశ్నించినట్లు పేర్కొన్నారు. కల్వకుంట్ల పార్లమెంట్ సభ్యురాలిగా ఉన్నప్పుడు కేంద్రం తీసుకొచ్చిన కుట్రపూరిత యంయండిఆర్ చట్టానికి మద్దతు తెలిపింది మీరు కాదా అని, బొగ్గు గనుల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొనకుండా కుట్ర చేసి, మీ పార్టీ బినామీలకు బ్లాకులు వెళ్లేలా పరోక్షంగా వ్యవహరించింది మీ పార్టీ కాదా అని సూటిగా ప్రశ్నించారన్నారు. అలాంటి వైఖరి వల్ల సంస్థకు రూ. 60 వేల కోట్ల భారీ నష్టం వాటిల్లింది ఇది నిజం కాదా అని విమర్శించినట్లు తెలిపారు. ఇంట్లో పంచాయితీతో కొత్త కుంపటి పెట్టి ఇప్పుడు కార్మికుల మీద కపట ప్రేమ చూపించడం ఏమిటని, గత 10 ఏళ్ళు మీ యూనియన్ గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు కార్మికుల కోసం ఏమి చేసారని, కార్మికులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారన్నారు. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరాంపూర్ సభలో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదన్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే సింగరేణి ఎప్పుడూ లేని విధంగా రికార్డు స్థాయి ఉత్పత్తి, రవాణా, లాభాలు సాధించిందని, అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ తెలంగాణలో ఒక్క కాంట్రాక్టు కార్మికుడు లేడని అబ్బదం చెప్తే, కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలోని 30 వేల కాంట్రాక్టు కార్మికులకు దేశంలో ఎక్కడ లేని విధంగా రూ. 5 వేలను లాభాల వాటా ఇచ్చింది నిజం కదా అని ప్రశ్నించినట్టు తెలిపారు. మీరు 10 ఏళ్ళలో చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 40 రోజుల్లోనే చేసిందని, డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35 నుండి 40 సంవత్సరాలకు పెంచిందని, కార్మికులకు రూ. 1 కోటి ప్రమాద బీమా, కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల భీమా, కాంట్రాక్టు కార్మికులకు రూ. 5 వేల బోనస్, బీసీ లైజనింగ్ అధికారుల నియామకం, రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల ఒప్పందం, త్వరలో హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, అలాగే తెలంగాణ పరిమితుల్లోనే ఉన్న సింగరేణిని విస్తరించి కర్ణాటకలో బంగారు, రాగి గనులు సాధించడం ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసర విమర్శలు మాని కార్మికుల శ్రేయస్సు కోసం పని చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు.

# నిరుద్యోగులను గ్రూపు వన్ అభ్యర్థులను ధగా చేసిన ప్రభుత్వం




**ఇల్లందు, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలోని నిరుద్యోగులు, గ్రూపు వన్ అభ్యర్థులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ధగా చేసిందని బిఆర్ఎస్వి ఇల్లందు నియోజకవర్గ విద్యార్థి విభాగ నాయకులు కాసాని హరిప్రసాద్ యాదవ్ ఆరోపించారు. శనివారం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు.శ్రీనివాస్ యాదవ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు జెకె కాలనీలోని స్థానిక గ్రంథాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూపు వన్ అభ్యర్థులకు జరిగిన అన్యాయానికి విద్యాశాఖను తన వద్దనే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యతను వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగం సాధించాలనే తెలంగాణ నిరుద్యోగ యువత ఆశలపై టీజీపీఎస్సీ నీళ్లు చల్లిందని విమర్శించారు. గ్రూపు వన్ పోస్టుల భర్తీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి ఎదురు దెబ్బ తగిలిందన్నారు. ఎలాగైనా సరే గ్రూప్ వన్ పరీక్షలను పూర్తి చేయాలని పట్టుదలకు పోయిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర అత్యంత న్యాయస్థానం హైకోర్టు దిమ్మతిరిగేలా షాక్ ఇచ్చిందన్నారు. గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షల నిర్వహణ దగ్గర నుండి ఫలితాలు వెల్లడి వరకు కూడా అంతా అక్రమాలు చోటు చేసుకున్నాయని అవకతవకలు జరిగాయని దాఖలైన పిటిషన్ లపై రాష్ట్ర హైకోర్టు కీలకతీర్పును వెల్లడించడం అనేది అత్యంత శుభ పరిణామమని పేర్కొన్నారు. కేవలం రెండు సెంటర్ల నుండే 74 మంది ర్యాంకర్లు ఉండటం పట్ల అనేక అనుమానాలకు తావిస్తుందని, ఇప్పటికీ ఈ విషయంలో హైకోర్టుకు టీజీపీఎస్సీ వివరణ ఇవ్వకపోవడం అనేక రకాల అవకతవకలు జరిగాయని అర్థం పడుతుందని ఆరోపించారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టీఎస్పీఎస్సీలో కొంతమంది సిబ్బంది వలన పేపర్ లీకేజ్ జరిగినప్పుడు ప్రభుత్వమే స్వయంగా కేసు పెట్టి ఆ యొక్క విషయాన్ని బయటకు తీసుకువచ్చిందే తప్ప ఎక్కడ కూడా దాచిపెట్టే ప్రయత్నం చేయలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు, భూక్య సురేష్, నెమలి నిఖిల్, ఇంతియాజ్, వైకుంఠం, బిపిన్ నాయక్, చాంద్ పాషా, గండమల్ల రామకృష్ణ, గౌస్ పాషా, సోను, కిరణ్, కొంద్రు. రవి కాంత్, వలి, సమీర్, సఫిక్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అండగా ఉండాలి





**ఇల్లందు, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి:** వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అండగా ఉండాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి సూచించారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణంలో ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కన్న తల్లిదండ్రులను పిల్లలు భారంగా భావిస్తున్నారన్నారు. పిల్లలు తల్లిదండ్రులకు ఆస్తులు పంచుకుంటున్నారే గానీ వారి పోషణ, సంరక్షణను దృష్టిలో పెట్టుకోవడం లేదని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులు వారి ఆర్థిక స్థితి బాలేక మనోవర్తికై కోర్టును ఆశ్రయిస్తున్నారని, చాలా కేసులు తమ దృష్టికి వచ్చాయని ఇది చాలా బాధకారమైన విషయమని పేర్కొన్నారు. కొడుకులైనా, కూతుర్లైన వారిని వృద్ధాప్యంలో ఇబ్బంది పెట్టకుండా సంరక్షించాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజిపడదగిన, మనోవర్తి, గృహింస, చెక్ బౌన్స్, ప్రామిసరీ నోటు కేసులు ఇట్టి కేసులలో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజి కుదుర్చుకున్నట్లైతే ఇరురవర్గాలు గెలిచినట్లే అవుతుందని, తద్వారా ఎంతో విలువైన కాలం, డబ్బును ఆదా చేసుకోవచ్చన్నారు. ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు వెళ్లి అప్పీల్ అవకాశం ఉండదని, కక్షిదారులు గ్రామస్థాయిలో పెద్దమనుషుల సమక్షంలో రాజి చేసుకున్న కేసులలో వారు చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత ఉండదని తెలిపారు. కోర్టుకు వచ్చి లోక్ అదాలత్ ద్వారా రాజీ పడినట్లయితే చట్టబద్ధత ఉంటుందని, కక్షిదారులు పంతాలకు పోకుండా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి చేతుల మీదుగా కక్షిదారులకు పులిహోర పొట్లాలు, మొక్కలను పంపిణీ చేశారు. విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జడ్జి సూచించారు.ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ టీ. ఇందిర, సీనియర్ న్యాయవాదులు ఎస్. వెంకట నరసయ్య, కొండ నారాయణ, ఎస్. వెంకటేశ్వర్లు, డీఎస్పీ ఎన్. చంద్రబాను, సీఐ తాటిపాముల సురేష్ పోలీసు, కోర్టు సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన దిండిగాల



**ఇల్లందు, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి:** హైదరాబాద్ నంది నగర్ లో మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వగృహంలో శనివారం మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇల్లందు నియోజకవర్గ స్థితి గతులు, కాంగ్రెస్ పార్టీ పాలన పట్ల ప్రజలలో ఉన్న వ్యతిరేకత, రైతులు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులు, పార్టీ చేస్తున్న పోరాట కార్యక్రమాలను కేటీఆర్ కు దిండిగాల వివరించారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల పట్ల పోరాట కార్యక్రమాలను ముమ్మరం చేయాలని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు స్పందించాలని కేటీఆర్ సూచించినట్లు తెలిపారు. అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలను కేటీఆర్ సూచించారని, ప్రజా వ్యతిరేకతను ఓటుగా మలుచుకుంటే బిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో గెలుస్తుందని పేర్కొన్నట్లు తెలిపారు.

# అమరవీరులకు నివాళులు అర్పిద్దాం

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్రావు



**చర్ల, సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి :** చర్ల మండలంలో శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సందర్భంగా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా సి పీ ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 17 వరకు వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించుకుందామని తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు జోహార్లు అని వారికి ఘనమైన నివాళులు అర్పిద్దాం అని అన్నారు .ఈ సందర్భంగా జరిగిన 77వ వార్షికోత్సవ సభలో ఆయన మాట్లా డుతూ నిజాం నిరంకుశ పాలనకు తొత్తులుగా ఉన్న పటేల్ పట్వారి జమీందారులను తరిమికొట్టిన కమ్యూనిస్టు గెరిల్లాలకు జోహార్లు అని మీ స్ఫూర్తిని నేటి యువతరానికి అందిస్తాం అన్నారు. 1948 సెప్టెంబర్ 17న కమ్యూనిస్టుల సాయుధ పోరాటం ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం జరిగిందన్నారు. భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ పోరాటాన్ని హిందూ ముస్లిం ఘర్షణలుగా చూపే మతోన్మాద కుట్రలను తిప్పి కొడదామన్నారు . సాయిధ పోరాటంలో 4,000 మంది యువకిశోరాలు చనిపోయినారని 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పెట్టిన చరిత్ర సిపిఐ పార్టీ ది అని అన్నారు . అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం వారికి ఘనమైన నివాళి అర్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్లతాతాజీ సిపిఐ మండల కార్యదర్శి నుప పోతయ్య. సీనియర్ నాయకులు నూక తిరుపతిరావు పాలంచ రామారావు సహాయకార్యదర్శులు, కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణ పాలెం సత్యనారాయణ కోడి రెక్కల రాజారావు కొవ్వాసిదేవయ్య. భీమయ్య. మడకం నందయ్య మురళి, గుండె సమ్మయ్య. నుప రాము, డబ్బా శంకర్, గుండి శ్రీను మడకం కమలేష్ మ డకన్ సోమయ్య సుక్కయ్య పోశయ్య దేవి మంగమ్మ నరసమ్మ అనసూర్య జోడి రామయ్య దీపక్, మ హేష్ ముత్తయ్య. తోట శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

- బీజేపీ మండల కార్యాశాల సమావేశంలో పున్నెం బిక్షపతి

**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి :** ప్రతి కార్యకర్త బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ సీనియర్ నాయకుడు పున్నెం బిక్షపతి పిలుపునిచ్చారు. శనివారంభద్రాచలం పట్టణంలో బీజేపీ మండల కార్యాశాల సమావేశం ఉత్సాహంగా జరిగింది. మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో రాబోయే కార్యక్రమాల షెడ్యూల్‌ను వెల్లడించారు. సెప్టెంబర్ 17న జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, 18న మహిళా మోర్చా ఆధ్వర్యంలో “ఆత్మనిర్భర భారత్–వికసిత్ భారత్” కార్యక్రమం, 21న యువమోర్చా ఆధ్వర్యంలో “నమో మారథాన్”, 25న బూత్ స్థాయిలో మొక్కల నాటకం, 27న నియోజకవర్గాల్లో దివ్యాంగులకు సన్మానం, ఉపకరణాల పంపిణీ, 28న హైదరాబాద్‌లో విశిష్ట వ్యక్తుల సన్మానం, అక్టోబర్ 2న మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పుష్పాంజలి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, జిల్లా సేవా పక్వాడ కన్వీనర్ పసుమర్తి సతీష్, సేవా పక్షం కన్వీనర్ ముత్యాల చంద్రశేఖర్, కో–కన్వీనర్ పేరం ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు అల్లడా వెంకటసుబ్బారావు, సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్ మోహన్ రావు, ఆవుల సుబ్బారావు, యువ మోర్చా నాయకులు ములిశెట్టి నిఖిల్, అన్నం హరీష్, బూత్ అధ్యక్షులు గంగులకుర్తి రామాచారి, గార్లపాటి శ్రీను, దురుషోజు పాండురంగాచారి, కెల్లా అప్పారావు, లంకా జాన్సీ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## లంబాడిల ఆత్మగౌరవ ర్యాలీకి జేఏసీ పిలుపు



**పాల్వంచ(రూరల్), సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి:** ఈ రోజు ఆదివారం జరగబోయే లంబాడిల ఆత్మగౌరవ ర్యాలీని జయప్రదం చేయాలని పాల్వంచ మండల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఉదయం పాల్వంచ నుండి కొత్తగూడెం వరకు ర్యాలీ కొనసాగనుందని వెల్లడించారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ, లంబాడ మేధావులు, విద్యావేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ ఉపేందర్, కన్వీనర్ కుశ నాయక్, సభ్యులు భద్రు నాయక్, కుమార్ నాయక్, పరమేష్ నాయక్, సురేష్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువకాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా చింతిరాల అరుణ్ రాజ్



**భద్రాచలం, సెప్టెంబర్ 13,ప్రజాజ్యోతి :** హైదరాబాద్ గాంధీభవన్ లో శనివారం రాష్ట్ర యువకాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి అధ్యక్షతన యువకాంగ్రెస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి జాతీయ యువకాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను ముఖ్య అతిథిగా హాజరై మార్గదర్శకత్వం వహించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల యువకాంగ్రెస్ అధ్యక్షులు, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్లు, నియోజకవర్గ అధ్యక్షులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువకాంగ్రెస్ సోషల్ మీడియా నూతన జిల్లా కోఆర్డినేటర్ గా చింతిరాల అరుణ్ రాజ్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని రాష్ట్ర ఇంచార్జ్ రోషిని జైశ్వాల్, రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువకాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తిక్ కూడా పాల్గొన్నారు.


## ఆదివాసి హక్కుల అమలుకై యువత పోరాడాలి



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి:** ఆదివాసి హక్కుల అమలు యువత పోరాడాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపునిచ్చారు. స్థానిక 0 గిరిజన అభ్యుదయ భవనంలో ఆదివాసి టాప్ టెన్ టీం ఆధ్వర్యంలో ఏపీ–తెలంగాణ రాష్ట్ర స్థాయి "ఆదివాసి హక్కులు చట్టాలు"పై నిర్వహించిన సెమినార్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, కొమరం భీం, బీర్సా ముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి చట్టాల అమలు కోసం యువత సంఘటితంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథి సోందే వీరయ్య మాట్లాడుతూ చట్టాలు అమలులో నిర్వీర్యం అవుతున్నాయన్నది ఆవేదన కలిగిస్తోందని, వాటి కోసం యువత ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.ఆదివాసి ఉద్యోగ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పూసం శ్రీను, సీనియర్ నాయకులు ముర్రం వీరభద్రం తదితరులు యువత బాధ్యత, సంస్థాగత నిర్మాణం, ఉద్యమాల దిశపై దిశానిర్దేశం చేశారు. రిసోర్స్ పార్సన్స్ 1/70 చట్టం, పేసా చట్టం, రాజ్యాంగంలోని ఐదవ, ఆరవ షెడ్యూల్స్, ఎస్సీ–ఎస్టీ అట్రాసిటీ చట్టం, కోయ భాష, ఆదివాసి సంస్కృతిపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు

# ఆస్పత్రిలో ఖాళీ వైద్య పోస్టులను భర్తీ చేయాలి

- ఏజెన్సీ ప్రాంతంలో విష జ్వరాల తో బాధ పడుతున్న ప్రజలకు వైద్య సేవలను అందించాలి
- మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలి.
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ప్రగతి శీల యువ జన సంఘం(పివైఎల్) ఆధ్వర్యంలో ఆందోళన



**టేకులపల్లి, సెప్టెంబర్13, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్సీ ముందు ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్) మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో వైద్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, వైద్యశాలలోని సమస్యలు పరిష్కారం చేయాలనీ కోరుతూ శనివారం ఆందోళన నిర్వహించి,వైద్య అధికారికి సమస్యల వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వేలాది గా డాక్టర్, నర్స్, ఏఎన్ఎం, ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి అని అన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు.ఏజెన్సీ ప్రాంతంలో టైపాయిడ్,మలేరియా, డెంగీ లాంటి విష జ్వరాల తో బాధపడుతున్న బడుగు బలహీనవర్గాల ప్రజలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆరేపించారు. గ్రామీణ ప్రాంతాలలో మెగా మెడికల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలనీ వారు అన్నారు. అదేవిధంగా ప్రైవేటు ఆసుపత్రిల దోపిడీ ని అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వైద్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెంటనే వైద్య శాఖలోని సమస్యలను పరిష్కారం చేయాలనీ వారు తెలిపారు.లేకుంటే ప్రగతి శీల యువజన సంఘం పి వై ఎల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు తోటకూరి. సతీష్,కొడేం. రవి, భూక్య. లక్ష్మణ్,పూనేం.సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘ అధ్యక్షులు గుడివాడ భూషణరావు

**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి:** ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు జి భూషణరావు పిలుపునిచ్చారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ మెడివిజన్ కంటి ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో ఈ నెల 17న ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు భద్రాచలం టీఎస్జీఆర్ఈఏ విశ్రాంతి ఉద్యోగుల భవనంలో (దసరా మండపం ఎదురుగా ఉన్న) ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా తమ వెంట ఈహెచ్ఎస్ హెల్త్ కార్డు తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా కేటరాక్ట్ (కంటి శుక్లాల) సమస్యలతో బాధపడుతున్నవారికి ఉచిత పరీక్ష, ఉచిత ఆపరేషన్, ఉచిత వసతి, ఉచిత ట్రాన్స్పోర్ట్, ఉచిత మందులు అన్నీ కల్పించబడతాయని ఆయన వివరించారు. ఈ సదుపాయం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులతో పాటు ఈహెచ్ఎస్ హెల్త్ కార్డు గల జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పెంచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ జి. వెంకన్న, ట్రెజరర్ బి. హనుమంతరావు, జి.వి. సత్యనారాయణ, కె. మధుసూదన్‌రావు, వై. రామచంద్రరావు, కె. మాణిక్యకుమారి, జి. తులసీదాస్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి రవాణా చేస్తున్న లారీలను అడ్డుకున్న గ్రామస్థులు



**బూర్గంపహాడ్, సెప్టెంబరు 13 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ముసలిమడుగు పంచాయతీ చెరువు సింగారంలో ఎలాంటి అనుమతులు లేకుండా లారీల్లో మట్టిని అక్రమంగా రవాణా చేస్తుండగా గ్రామస్థులు అడ్డుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఐటీసీకి అంటూ అనుమతులు లేకుండా ఐదు లారీల్లో అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్నారు. దీంతో గ్రామంలో రహదారులన్నీ బురదమయంగా మారుతున్నాయని విసిగి వేసారిన ప్రజలు మట్టిని లోడ్ చేసుకుని వస్తున్న రెండు లారీలను అడ్డుకుని సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ అక్రమ మట్టి రవాణాపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ముక్తకంఠంతో అధికారులను కోరుతున్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

- ఆళ్ళపల్లి ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ





**ఆళ్ళపల్లి. సెప్టెంబర్. ప్రజాజ్యోతి:** ఆళ్ళపల్లి మండలంలో శనివారం ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో మర్కోడు పంచాయతీ రెక్కల రమక్క సన్నిధి లో సమూహంగా ఏర్పడి. ఇక్కడ నుండి బైక్ ర్యాలీ మొదలు పెట్టి మండల కేంద్రం వరకు ఆదివాసులను కలుపుకుంటూ ఆదివాసి జెఏసి ఆధ్వర్యంలో సుప్రీం కోర్టులో లంబాడీలపై ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఆధ్వర్యంలో కేసు వేయడం జరిగినది అని లంబాడీలు, బంజారాలు, సుగాలిలు ఎస్టీలు కాదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేయడం జరిగినది అని వీరిని ఎస్టీల నుంచి తొలగించి ఆదివాసులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి మద్దతుగా ర్యాలీ చేయడం జరిగినది.అనంతరం మాజి జెడ్పిటిసి కొమరం హనుమంతరావు మాట్లాడుతూ చట్ట బద్ధత లేని లంబాడాలను తొలగించే వరకు మా ఈ పోరాటం ఇంక ఉధృతం చేస్తామని వెంటనే లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆళ్లపల్లి మండల జేఏసీ అధ్యక్షులు ఉపాయం రమేష్. తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్. తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడం వెంకటేశ్వర్లు. ఎక్స్ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు. పాపారావు. ఎక్స్ ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం పాయం నరసింహారావు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య. రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు. ఏఈడబ్ల్యుసిఏ లీగల్ అడ్వైజర్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మడకం శ్రీను. ఏఈడబ్ల్యుసిఏ రాష్ట్ర అడ్వైజర్ పోడియం బాలరాజు. పాయం సత్యనారాయణ. గుగ్గల వినోద్.అగ్ని. గోగ్గల లక్ష్మయ్య. పూణెం శ్రీను. గోగ్గల శ్రీను. బొమ్మల కనకరాజు. వెంకట కృష్ణ. జరా భాస్కర్. కొమరం చంద్రం. సుధాకర్. కేశవరావు. సతీష్. రామ్మూర్తి.మండల తదితర ఆదివాసులు పాల్గొన్నారు.

# నిజాం ప్రభుత్వాన్ని కూల్చిన ఘనత కమ్యూనిస్టులదే

- నిజాంకు వణుకు పుట్టించిన చరిత్ర తెలంగాణ ప్రజలది.
- మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది ఎర్రజెండానే.
- సాయుధ పోరాట చరిత్ర దేశానికి దిక్సూచి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా




**పాల్వంచ(రూరల్ ),సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి:** మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది కమ్యూనిస్టుల ఎర్రజెండానేనని, కమ్యూనిస్టులతో కలిసిన నాటి మట్టిమనుషులు సాగించిన మహత్తర పోరాట ఫలితమే నేటి ప్రజాస్వామ్య తెలంగాణ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు.సెప్టెంబర్ 11 నుండి 17 వరకు సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా శనివారం చంద్ర రాజేశ్వరరావు భవనంలో నుండి ప్రదర్శన నిర్వహించారు.అనంతరం అమరజీవులు వృషారావు,నాదెండ్ల రామకోటయ్య, ఉప్పుశెట్టి ఖాదర్ బాబు స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పాత ఆర్డీవో కార్యాలయం వద్ద అమరవీరుల స్థూపం,నాయకులు నల్లమల్ల గురుప్రసాద్ చిత్రపటం,సిపిఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్ధి వెంకటేశ్వర్లు విగ్రహానికి నివాళులు అర్పించి,పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సాబీర్ పాషా మాట్లాడుతూ,తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటం నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోందని,దున్నేవాడికే భూమి అనే నినాదాన్ని దేశవ్యాప్తంగా ప్రతిధ్వనింపజేసిందని పేర్కొన్నారు.మహత్తరమైన త్యాగపూరిత పోరాటాన్ని మతపోరాటంగా చూపించి బీజేపీ లబ్ధిపొందే కుట్ర స్తోందని విమర్శించారు.తెలంగాణ విలీనంకోసం సాగిన సాయుధ పోరాటం నుండి స్వరాష్ట్రం కోసం జరిగిన పోరాటం వరకు విజయాలు సాధించిన తెలంగాణ గడ్డపై మతవాదులు అటలు సాగలేరని అన్నారు. కమ్యూనిస్టు యోధులు రావినారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మోహియుద్దీన్,బొమ్మగాని ధర్మభిక్షం,చాకలి ఐలమ్మ వంటి మహనీయుల నేతృత్వంలో సాగిన పోరాటం అందరికీ ఆదర్శమన్నారు. రజాకారుల రాచరిక పాలన నుంచి తెలంగాణ ప్రజలను రక్షించి నిజాం రాజును గద్దె దింపి తెలంగాణను భారతదేశంలో కలిపిన ఘనత కమ్యూనిస్టులదేనని చెప్పారు. ఆ మహత్తర పోరాటంలో నలభై ఐదు వందల మంది కమ్యూనిస్టు యోధులు ప్రాణత్యాగం చేశారని, దాని ఫలితంగా పది వేల గ్రామాలు విముక్తి పొందాయని న్నారు.పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం చరిత్రలో ఎక్కడా జరగలేదని,నేటి పాలకులు దాని మూడో వంతు కూడా పంచలేదని విమర్శించారు.నాటి సాయుధ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజా ఉద్యమాలను ముందుకు నడపాలని పిలుపునిచ్చారు.తరువాత సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ,సాయుధ పోరాటంలో బీజేపీకి ఇసుక రేణువంత పాత్ర కూడా లేదని,దానిని తమ కీర్తిగా చూపించుకోవాలని ప్రయత్నించడం తగదని అన్నారు.అప్పటి ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో సాగిన భూమికోసం, అన్నం కోసం,వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం,దోరల పెత్తనం అంతం కోసం,ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపన కోసం సాగిన పోరాటం నేటితరానికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్ అధ్యక్షత వహించారు. సిపిఐ జిల్లా నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, విశ్వేశ్వరరావు, పద్మజ,అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు,ఇట్టి వెంకట్రావు, వరక అజిత్,డీ.చెన్నయ్య, కొంగర అప్పారావు,జర్పుల మోహన్, ఉప్పుశెట్టి రాకేష్,గుండాల సుజన్, సత్యనారాయణ , ఎస్. కె. కాసిం, ఎస్.కె.కరీం,బాదావత్ శ్రీను,జర్పల బాలకృష్ణ,కిషన్,రామకృష్ణ,కమటం ఈశ్వరమ్మ, వడ్లకొండ మేరమ్మ, వగ్గేల పద్మ,రాజేష్,శ్రీను,లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# వజ్జా బాబు కుటుంబాన్ని పరామర్శించిన కాంపెల్లి కనకేష్ పటేల్



**పాల్వంచ(రూరల్), సెప్టెంబర్ 13,ప్రజా జ్యోతి:** మండలం రేగులగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వజ్జా బాబు గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసి,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ శనివారం రేగులగూడెం గ్రామానికి వెళ్లి వజ్జా బాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. భార్య వెంకటలక్ష్మి ,కుమార్తె ఝాన్సీ,కుమారుడు రోహిత్‌కు ధైర్యం చెబుతూ దశదిన కర్మల కోసం 50 కేజీల బియ్యాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్జా బాబు మరణం పాల్వంచ మండల బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని,పార్టీ బలోపేతానికి ఎల్లప్పుడూ కృషి చేసేవారని గుర్తుచేశారు.వజ్జా బాబు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంగ్లోత్ రంజిత్, పోసారపు అరుణ్,తోట లోహిత్ సాయి,కూరెళ్ళి మురళీమోహన్, కొమ్మాలపాటి నిఖిల్,గజ్జల రితిక్,గుండగాని రమేష్, వజ్జా రామకృష్ణ,వజ్జా లక్ష్మయ్య,ఈసం రాంబాబు, వజ్జా నరసయ్య,వజ్జా చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం నిలయంగా ఆర్టీసీ ఎంట్రన్స్



**కొత్తగూడెం సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):** నిత్యం వేలాదిమంది ప్రయాణికులతో రద్దీగా ఉండే జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండు ఎంట్రన్స్ దారి ప్రమాదాలకు నిలయంగా ఉన్నది. కుటుంబ సభ్యులతో బస్టాండుకు వస్తున్న ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు కోకొలలు, అరకొర వసతులతో నెట్టుకొస్తున్న ఆర్టీసీ బస్టాండు, కనీసం ఆర్టీసీ ఎంట్రన్స్ లో ఉన్న గుంటను మరమ్మతులు చేయించలేకున్నది, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్న, వాహనాలు మరమ్మతులకు గురవుతున్న ఆర్టీసీ అధికారులు మాకు సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్నారని, ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ డిపో అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# జిల్లా కేంద్రంలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ

- ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వారిని సహించము



**జూలూరుపాడు, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి ):** సెప్టెంబర్14న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరగ బోయే లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలని బంజారా నాయకులు పిలుపునిచ్చారు. శనివారం జూలూరుపాడు మండల కేంద్రంలో ఎల్లంకి గార్డెన్ నందు జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కొంతమంది ఎమ్మెల్యేలు లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారు. సుప్రీంకోర్టులో లంబాడీలపై దాఖలైన కేసుకు వ్యతిరేకంగా చలో భద్రాద్రి కొత్తగూడెం కార్యక్రమానికి రేపటి రోజున అనగా 14 తారీకు సెప్టెంబర్ 2025న ప్రదర్శన కు హాజరు కాగలరని లంబాడీలు రాజ్యాంగబద్ధంగానే షెడ్యూల్ తెగలుగా గుర్తించబడ్డారని, అయిన ప్పటికీ అన్నదమ్ములుగా ఉన్న గిరిజన తెగల మధ్య ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తూ కొందరు రాజకీయ లాభం కోసం ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో జి.ఓ. నంబర్ 3, ఐదవ షెడ్యూల్లో 1/70, పెస చట్టాలు అగ్రవర్ణ పాలకుల చేత కాలరాయబడుతుంటే ప్రజలకు రాజ్యాంగ పరిరక్షణ కల్పించాల్సిన కొంతమంది ఎమ్మెల్యేలు మాత్రం చట్టసభల్లో ప్రశ్నించడం మాని, లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారు . ఇలాంటి వారి పట్ల గిరిజన తెగలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ నెల 14న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరగబోయే ఆత్మగౌరవ ర్యాలీని జయప్రదం చేయాలని మన జిల్లా లంబాడి నాయకులు తండోపతండాలుగా తరలి రావాలని పిలుపునిచ్చారు. మరియు చంద్రుగొండ రహదారి సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కి పూలమాలవేసి వినతి పత్రం అందజేశారు ఈ కార్యాక్రంలో సంఘ నాయకులు, ఉద్యోగులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు జడ్పీటీసీ లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలల ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనం

- పూర్వ విద్యార్థి సమీరా భరద్వాజ్ సందడి







**కొత్తగూడెం సెప్టెంబర్ 13( ప్రజాజ్యోతి ):** ఖమ్మం జోన్ త్రివేణి పాఠశాలల ఉపాధ్యాయులు, కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సందడి చేశారు. ఈ కార్యక్రమం కేవలం ఒక సమావేశం కాదు, ఉపాధ్యాయులందరికీ కలిసి ఆనందించేందుకు, వారిలోని కళలను బయటపెట్టేందుకు ఒక వేదికగా నిలిచింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన ప్రముఖ సినీ గాయని, సోషల్ మీడియా సంచలనం, సమీరా భరద్వాజ్ తన గానంతో కార్యక్రమానికి మరింత శోభను తీసుకొచ్చారు. త్రివేణి పూర్వ విద్యార్థిని అయిన సమీరా పాటలకు ఉపాధ్యాయులంతా తమ కళలతో పోటీపడి, వేదికను మరింత రంగులమయం చేశారు.త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, త్రివేణిలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులేనని, ఇదొక పెద్ద కుటుంబమని అన్నారు. వారంతా ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్లు డాక్టర్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం సిఐటీయూ ఓపెన్ బ్యాలెట్



**టేకులపల్లి, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి:** సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఇల్లందు ఏరియా కెఓసి మైన్లో శనివారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ ) ఆధ్వర్యంలో ఓపెన్ బ్యాలెట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అడ్డుకోవడానికి సంస్థ యాజమాన్యం కఠిన చర్యలు తీసుకున్నప్పటికీ, పెద్ద ఎత్తున కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, బ్రాంచ్ కార్యదర్శి మహ్మద్ అబ్బాస్ మాట్లాడుతూ——24–25 ఆర్థిక సంవత్సరం లాభాల్లో 35 శాతం చెల్లించాలి, కార్మికుల సొంతింటి పథకం అమలు పర్చాలి, ప్రభుత్వానికి బకాయి 42 వేల కోట్లు వసూలు చేయాలి, మారుపేర్ల సమస్య పరిష్కరించాలి, పాన్–ఆధార్ లింక్ కారణంగా జరుగుతున్న అదనపు పన్ను రికవరీ ఆపాలి, డిపెండెంట్ ఉద్యోగాలు తక్షణమే భర్తీ చేయాలి అని డిమాండ్ చేశారు.అలాగే, అధికారులకు చెల్లించే అలవెన్స్‌పై కార్మికులకు కూడా ఇన్కమ్ టాక్స్ సడలింపు కల్పించాలి, మెడికల్ బోర్డు ప్రతినెల నిర్వహించాలి, క్లారికల్ టెస్ట్ వెంటనే నిర్వహించాలి, జేఎంఇటి 2016–17 బ్యాచ్ వారికి ఓవర్మెన్ ప్రమోషన్ ఇవ్వాలి, సర్ఫేస్ ఖాళీలు పాత పద్ధతి ప్రకారం భర్తీ చేయాలి, ఈపీ ఆపరేటర్స్‌కు నిరంతరం ప్రమోషన్ ఇవ్వాలి అని వారు పేర్కొన్నారు.కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం సీఐటీయూ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

## ఎల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలలో భోజనంపై నిర్లక్ష్యం...?

- విద్యార్థుల ఆకలి కేకలు
- ఆశ్రమ పాఠశాలలో 2 గంటల ఆలస్యంగా భోజనం
- అవసరమైన బియ్యం కన్నా తక్కువ మోతాదు
- నాణ్యత లేని భోజనం పెట్టడం వల్ల విద్యార్థుల ఆరోగ్యానికి హాని
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఘాటుగా స్పందన
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు, విచారణ





**పినపాక, సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి (ఐలపురం) ఆశ్రమ ఉన్నత పాఠశాలలో (13-09-2025) మధ్యాహ్నం భోజన ఏర్పాట్లలో తీవ్ర నిర్లక్ష్యం చోటుచేసుకుంది. సుమారు 450 మంది విద్యార్థులు ఉన్న ఈ ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం 12:30 గంటలకు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, అది దాదాపు 2 గంటల ఆలస్యంగా – 2:30 గంటలకు వడ్డించబడింది.ఇంతకీ ఇది ఒక్కటే కాకుండా, భోజన నాణ్యత విషయంలోనూ ఘోరమైన లోపాలు కనిపించాయి. 456 మంది విద్యార్థులకు సరిపడే 83 కేజీల బియ్యానికి బదులుగా కేవలం 70 కేజీల బియ్యమే వాడటం జరిగింది. ఫలితంగా చాలామంది విద్యార్థులు ఆకలితో బాధపడాల్సి వచ్చింది.ఈ పరిణామాలపై పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆయన ఆశ్రమ పాఠశాలని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. తర్వాత పాఠశాల వార్డెన్, సూపరింటెండెంట్‌ల నిర్లక్ష్యంపై తీవ్రంగా స్పందించి, ఉన్నతాధికారులను సమాచారం అందించారు.అలాగే, గిరిజన విద్యార్థులు ఆధారపడిన ఈ పాఠశాలలో సరైన భోజన ఏర్పాట్లు లేకపోవడం బాధాకరం. ఆకలితో బాధపడే విద్యార్థుల కేకలు నాణ్యత లేని భోజనం వడ్డించడమంటే పిల్లల జీవితాలతో చెలగాటం ఆడినట్లే" అని అన్నారు.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిల్లా అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, హాస్టల్‌కు నాణ్యమైన ఆహారం, సమయానికి అందుబాటులో ఉండే వంట సామాగ్రి, మెనూ ప్రకారం సరఫరా చేయాలని సూచించారు. సమస్యలపై తద్వారా విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## పినపాక గ్రామంలో కాంగ్రెస్ నాయకుల సేవా కార్యక్రమం



**పినపాక, సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పినపాక గ్రామానికి చెందిన కొండ్రు వీరయ్య గుండె వ్యాధితో ఇటీవల మృతిచెందారు.ఈ విషయం తెలుసుకున్న పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం,వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ తరపున ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటామని, ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం తోపాటు కొట్టముక్కల స్వతంత్రరెడ్డి,ఎస్.కె. యాకూబ్, బాలసని రాఘవయ్య,తోకల సాయికుమార్, కొప్పుల లక్ష్మణ్,మార్త మనోజ్, వరికిల గోపయ్య,కొప్పుల వీరయ్య పాల్గొన్నారు.

## 2వ రోజు కు చేరిన నిరవధిక సమ్మె

- గిరిజన సంక్షేమ శాఖ డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి: సీఐటీయూ



**టేకులపల్లి,సెప్టెంబర్13,ప్రజాజ్యోతి:** గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్లో పని చేస్తున్నడైలీ వేజ్ కాంటింజెంట్ వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకై శనివారం కోయగూడెం,సంపత్ నగర్ ఎస్టీ గర్ల్స్,ఎస్టీ బాయ్స్ హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లు నిరవధిక సమ్మెను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కర్లను పర్మినెంట్ చేయాలి, టైం స్కేల్ పెంచాలి, ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ గెజిటెడ్ ప్రకారం జీతాలు చెల్లించాలి, మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలి. పూర్తి కాలం పనిచేస్తున్న వారందరికీ పూర్తి వేతనాలు ఇవ్వాలి అని, పలు డిమాండ్లతో కూడిన నిరావధిక సమ్మెను చేపట్టినట్లు, మా డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు ఈరోజు నుండి హాస్టల్లో వంట బంద్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ జిల్లా కార్యదర్శి సుల్తానా, వ్యవసాయ కార్మిక సంఘం నేత కడుదుల వీరన్న, డైలీ వేజ్ నేత పాయం ముత్తయ్య,నాగలక్ష్మిలు ఔట్సోర్సింగ్ కార్మికులు వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు ఈసం పద్మ, కుంజ జయ, ఈసం స్వరూప, అంజమ్మ, అనిత, విజయభారతి, సుబ్రహ్మణ్యం, తాటి భారతి, టి సుజాత ,ఏ .కిషన్, వి. సుధా, ఈ. విజయ, ఈ .భద్రమ్మ ,రామలక్ష్మి ,శైలజ, దీప, డైలీ వేజ్ వర్కర్లు సమ్మక్క,సరిత,సీతమ్మ,ముత్తయ్య, గరిక నాగులు,ఎర్రమ్మ,ధనలక్ష్మి, బాలమ్మ, రాధ తదితరులు సమ్మె శిబిరాలలో పాల్గొన్నారు.

## ఛలో కొత్తగూడెం

- లంబాడీల ఐక్యత వర్ధిల్లాలి.
- ఆత్మగౌరవ ర్యాలీని జయప్రదం చేదాం- కొత్తగూడెం జేఏసీ.



**పాల్వంచ(రూరల్),సెప్టెంబర్ 13,ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యానగర్‌లోశనివారం జరిగిన సమావేశంలో లంబాడి నాయకులు మాట్లాడుతూ,ఈనెల 14న జిల్లా కేంద్రంలో జరగబోయే ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.లంబాడీలు రాజ్యాంగ బద్ధంగా షెడ్యూల్ ట్రైబ్‌లుగా గుర్తించబడ్డారని స్పష్టం చేశారు.రాజకీయ లబ్ధి కోసం గిరిజన తెగల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టించడం సమంజసం కాదని హెచ్చరించారు.రాజ్యాంగానికి అనుగుణంగా గిరిజన చట్టాల పరిరక్షణ కోసం చట్టసభల్లో కృషి చేయాల్సిన ఎమ్మెల్యేలు, లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం బాధాకరమని పేర్కొన్నారు.ఇలాంటి పరిస్థితులపై గిరిజన తెగలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ రోజుఆదివారం 14న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరగబోయే ఆత్మగౌరవ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జేఏసీ నాయకులు,లంబాడి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీలకు దోమ తెరలను అందజేసిన : సీఐ అశోక్ రెడ్డి



**అశ్వాపురం, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి:** అశ్వాపురం మండలంలో మల్లెలమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని వలస ఆదివాసీలు నివాసం ఉంటున్న చింతకుంట గ్రామస్తులు వర్షాల కారణంగా దోమల పెరగడంతో దోమ కాటుతో మలేరియా, టైఫాయిడ్, మరియు విష జ్వరాలు, గ్రామంలో ప్రభవిల్లుతాయనే ఉద్దేశంతో మంచి మనసుతో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి దోమ తెరలను పంపిణీ చేశారు. ఆయ న మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వస్తున్న వ్యాధుల్లో చాలామటుకు దోమకాటుకు సంబంధించినవే. దోమ అంత ప్రమాదకరమైంది. దోమలతో సోకే వ్యాధులు చాలా ప్రమాదం. లేనిపోని రోగాలన్నీ దోమల ద్వారానే వస్తున్నాయని ఆయన అన్నారు.పరిశుభ్రత లోపం వల్లే దోమలు వృద్ధి చెందుతాయి అన్నారు.దోమల వల్ల వచ్చే వ్యాధుల సంఖ్యే ఎక్కువగా ఉంటున్నది అని తెలిపారు. డెంగీ, చికున్ గున్యా, మలేరియా వంటి మఅంటి ద్వారా వ్యాపించే ప్రాణాంతక వ్యాధుల నుంచి నివారించాలంటే వైద్యం ఇంటి నుంచే మొదలు కావాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే తప్ప దోమల నియంత్రణ పూర్తిగా సాధ్యంకాదు. కాబట్టి ఎవరికి వారు ఇంటి లోపల దోమలు లేకుండా చూసుకోవడమే వీలైన మార్గం అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కవి గాయక సమ్మేళనం

**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 13 ,ప్రజా జ్యోతి:** 3వ ప్రపంచ తెలుగు మహాసభల–2026 సన్నహాకాల్లో భాగంగా భద్రాచలంలో కవిత్వం, సంగీతం కలగలిసిన సాహిత్య విందు నేడు సంగీత సాహిత్య కళాభిలాషులను అలరించనుంది. ఆదివారం మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 7.30 వరకు తాతగుడి సెంటర్‌లోని లైబ్రరీ హాల్‌లో ఆంధ్ర సారస్వత పరిషత్, భద్రాద్రి కవి గాయకుల ఆధ్వర్యంలో కవి గాయక సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గజల్ గాయకుడు, గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ విశిష్ట అతిథిగా విచ్చేసి గజల్స్ గానం చేసి సాహితీ ప్రియులను అలరించనున్నారు. అంతే కాకుండా స్థానిక కవులు, గాయకులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్ జిల్లా అధ్యక్షురాలు చిట్టె లలిత, పామరాజు తిరుమలరావు నిర్వహణలో జరుగుతున్న ఈ సమ్మేళనానికి భద్రాచల సాహితీ ప్రియులు, కళాభిమానులు, సంగీత రసికులు అధిక సంఖ్యలో హాజరై గానామృతంలో తరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఆశ్రమ పాఠశాల, వసతిగృహాల డైలీవేజ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఐటీడీఏ పీవోతో చర్చలు జరిపిన సీఐటీయూ నాయకులు



**భద్రాచలం, సెప్టెంబరు 13,ప్రజాజ్యోతి :** భద్రాచలం డివిజన్లో ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలు, ప్రీ, పోస్ట్మెట్రిక్ వసతిగృహాల డైలీవేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం నిరవదిక సమ్మెకు దిగిన సంగతి విధితమే. రెండవరోజు శనివారం వర్కర్ల సమస్యలు తక్షణం పరిష్కరించాలని, వారికి పెండింగ్ వేతనాలతో పాటు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఐటీడీఏ పీవో రాహుల్ను సీఐటీయూ రాష్ట్ర నేతలు ఏజే రమేష్, హీరాలాల్లు కలిసి చర్చలు జరిపారు. వర్కర్ల సమస్యలను, పెండింగ్ వేతనాల గురించి ఉన్నతాధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరిస్తామని, విద్యార్థులకు ఇబ్బందులు కలగనీయకుండా వర్కర్లు తమ విధుల్లో చేరాలని చెప్పినట్లు నాయకులు పేర్కొన్నారు. సీఐటీ యూ నాయకులతో పాటు డైలీవేజ్ వర్కర్లు పాల్గొన్నారు.

# చెట్లను నాటారు... నరికిన వారిని మరిచారా!

- నరికిన చెట్లు అధికారులకు కనిపించడం లేదా?
- చెట్లు అమ్ముకున్న వారికి వత్తాసా?
- సింగరేణి అధికారులు తీరుపట్ల సర్వత్ర విమర్శలు!



**టేకులపల్లి, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి:**సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో టేకులపల్లి నుంచి పెట్రాంచలక స్టేజి వరకు జామాయిల్ చెట్లను నాటారు. గత కొన్ని రోజుల క్రితం తుమ్మలచెరుక స్టేజీలో కరెంటు తీగలకు ఆ చెట్లు అడ్డు వస్తున్నాయని గ్రామస్తులే జామాయిల్ చెట్లను నరికి వేయడం జరిగింది. దింతో చెట్లను నాటిన సింగరేణి అధికారులకే నరికిన చెట్లు మరిచిపోయారా అనేది తెలియాల్సి ఉంది. అంతేకాకుండా నిత్యం అదే దారిలో వెళ్తున్నప్పటికీ సదర్ అధికారులకు ఆ చెట్లు కనిపించడం లేదా అనేది అర్థం కాని ప్రశ్నగానే మిగిలిపోయిందనే చెప్పొచ్చు. ముఖ్యంగా నరికిన ఆ చెట్లను వారే అమ్ముకోవడం గమనార్హం. చెట్లు నరికి అమ్ముకున్న వారికి అధికారులు వత్తాసు పలుకుతున్నారా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవేళ నరికిన చెట్లు అధికారులకు కనిపించి ఉంటే ఎవరు నరికారు, ఎందుకు నరికారని వాకబు చేయడం సర్వసాధారణం. అసలు చెట్ల విషయాన్నే పట్టించుకోలేదంటే అధికారుల పనితీరు ఎలా ఉందో ఈ చెట్ల నరికివేత ఘటనే అద్దం పడుతుంది. సింగరేణి సంస్థ లక్ష్యం కోసం ఉన్నతాధికారులు చెట్లను నాటి, వాటిని నిత్యం పర్యవేక్షించాలని సూచనలు చేస్తున్నప్పటికీ, స్థానిక అధికారులు వారి ఆలోచనలకు భిన్నంగా, ఆ లక్ష్యాన్ని నీరుగారిచేలా వ్యవహరించడం ఏమిటంటే కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి సంస్థలు అధికారులుగా కొనసాగుతూ సంస్థ లక్ష్యాలకు భిన్నంగా వివరిస్తున్న అధికారుల తీరు పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సింగరేణి ఉన్నతాధికారులు స్పందించి సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నాటిన మొక్కల సంరక్షణను మరిచి, వాటిని ఇష్టానుసారంగా నరికి వేసిన వారిపట్ల ఉదాసీనంగా వ్యవహరించిన వారిని గుర్తించి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

## నిరుపేద విద్యార్థికి రూ.13వేల ప్రోత్సాహక చెక్కు పంపిణీ




**భద్రాచలం, సెప్టెంబరు 13,ప్రజాజ్యోతి :**దుమ్ముగూడెం మండలం తాటివారిగూడెంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆదివాసీ యువకుడు, విద్యార్థి పాయం కాంతారావు పట్టుదల, ఏకాగ్రతతో మొక్కవోని దీక్షతో ప్రభుత్వ పాఠశాలలో చదివి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎంఏ హిస్టరీలో సీటు సాధించడం పట్ల ఐటీడీఏ పీవో రాహుల్ శనివారం ప్రత్యేకంగా అభినందించారు. ఐటీడీఏ కార్యాలయంలోని తన చాంబర్లో ఎంఏ హిస్టరీ కోర్సు నిమిత్తం ప్రోత్సాహకంగా రూ.13వేలు చెక్కును ఆ విద్యార్థికి అందించారు. తల్లిదండ్రుల మీద బారం పడకుండా చదువు పట్ల మక్కువతో ఉంటూ నెలకు కొంత ఆర్థిక వెసులుబాటు చేసుకోవాలని ఆ ప్రయత్నంతో పాటు చదువులో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్రాజ్ పాల్గొన్నారు.

## విద్యార్థి మృతి

- కుటుంబసభ్యుల ఆందోళన



**భద్రాచలం, సెప్టెంబరు 13,ప్రజాజ్యోతి :**భద్రాచలం పట్టణంలో ఓ ప్రయివేటు పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న విద్యార్థి మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకోగా విద్యార్థి బంధువులు, కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఎటపాక గ్రామానికి చెందిన సరిత, నాగమోహన్ దంపతుల కుమారుడు ప్రతిరోజూ మాదిరిగానే ఉదయం కూడా పట్టణంలోని ప్రయివేటుకు స్కూల్ కు వెళ్లాడు. పాఠశాలలో ఆ విద్యార్థి సొమ్మసిల్లి పడిపోవడంతో పాఠశాల యాజమాన్యం కుటుంబసభ్యులకు సమాచారం అందించి పట్టణంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించారు .పరిస్థితి విషమించడంతో ఖమ్మం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయంపై కుటుంబసభ్యులు, బంధువులు పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. తమ కుమారుడికి ఎలాంటి జ్వరం, మూర్ఛలు లేవని, ఇలా అపస్మారక స్థితిలో పిల్లాడు పడి ఉండటమేమిటని కన్నీరుమున్నీరయ్యారు. ఈ సమాచారం అందుకున్న విద్యార్థి సంఘాలు, పలు పార్టీల నాయకులు అక్కడకు చేరుకుని పాఠశాల యాజమాన్యం విద్యార్థి మృతికి సమాధానం చెప్పడంతో పాటు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని ఆందోళన చేశారు. ఇదిలా ఉండగా పాఠశాల యాజమాన్యం మాత్రం ఆ విద్యార్థి పాఠశాలకు వచ్చి ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోవడంతో తల్లిదండ్రులకు సమాచారం అందించి ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించామని చెబుతున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీను, జెసిబిను స్వాధీనం పరుచుకున్న సిఐ అశోక్ రెడ్డి






**అశ్వాపురం, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని జగ్గారం గ్రామం లో గోదావరినుంచి ఇసుకను తరలించి జగ్గరాం లో స్టాక్ ఏర్పాటు చేసి చుట్టుపక్క ప్రాంతాలకు తరలిస్తున్నారని సమాచారం మేరకు సిఐ అశోక్ రెడ్డి సిబ్బందితో కలిసి జగ్గారంలో ఉన్న ఇసుక స్టాక్ చేరుకోగా TS 26Ta 6459 నెంబర్ గల లారీ ద్వారా ఇల్లందుకు ఇసుకను తరలిస్తూ ఉండడంతో సిఐ అశోక్ రెడ్డి తన సిబ్బందితో ఆ యొక్క వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. లారీ కి సహాయపడిన జెసిబి ని కూడా స్వాధీనం పరుచుకున్నారు. ఇసుక స్టాక్ ఏర్పాటు చేసిన మంచి కంటి నగర్ చెందిన ఊకే సతీష్ పై ఇల్లందు కు చెందిన లారీ డ్రైవర్ భుక్య జానీ మరియు జెసిబి ఓనర్ పరుచూరి రాకేష్ లపై కేసు నమోదు చేశారు.

## నియోజకవర్గవ్యాప్తంగా గ్రామాల్లో గ్రామకమిటీలు పటిష్టం చేయాలి

- బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి సమావేశంలో నేతలు



**భద్రాచలం, సెప్టెంబరు 13,ప్రజాజ్యోతి :**నియోజకవర్గవ్యాప్తంగా బలమైన రాజకీయ పార్టీగా బీఆర్ఎస్ ఉందని, గెలిచిన ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ మారినా పార్టీ ఏ మాత్రం చెక్కుచెదరలేదని నియోజకవర్గవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామకమిటీ, వార్డుకమిటీలు వేసి పార్టీని మరింత పటిష్టం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, బోదెబోయిన బుచ్చయ్యలు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని తెలంగాణ టూరిజం హరిత హోటల్లో నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకులు, మండలాల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసేలా ఎక్కడికక్కడ గ్రామకమిటీలు, వార్డు కమిటీలు ఏర్పాటు చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ప్రజాసమస్యలపై దృష్టి సారించాలని, ఆ సమస్యల పరిష్కారం కోసం పార్టీ తరపున కార్యకర్తలు, నాయకులందరూ కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు సాగి శ్రీనివాసరాజు, మండలాల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణారెడ్డి, గంపా రాంబాబు, దొడ్డి తాతారావు, ఐనవోలు పవన్కుమార్, కణితి రాముడు, ఎండీ.జానీపాషా, ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణచందర్రావు, సోమిడి నర్సింహారావు, సాంబమూర్తి, జానకి రమణ, శేషగిరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బాలాజీ కళ్యాణం

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి:**అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం రోజు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఉదయం నుంచే భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారి కళ్యాణ దర్శనం చేసుకోవడానికి తరలివచ్చారు. మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవ మూర్తులను ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చారు. పూజారులు సంప్రదాయబద్ధంగా మంత్రోచ్చారణల మధ్య శోభాయమానంగా అలంకరించిన శ్రీ వెంకటేశ్వర స్వామి, పాద్మావతి అమ్మవారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు.ఈ వేడుకలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దీవెనలు పొందారు. కళ్యాణ సమయంలో భక్తులు గోవింద గోవింద నినాదాలతో గగనాన్ని మార్మోగించారు.ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి గ్రామంలోని ధార్మిక సంఘాలు, సేవా సమితులు విశేషంగా సహకరించాయి. ఇలాగే జరుగుతున్న ఈ శ్రీవారి కళ్యాణం అన్నపురెడ్డిపల్లి గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడుతోంది.స్వామివారి దివ్య దృష్టితో గ్రామంలో శాంతి, సౌభాగ్యం, సమృద్ధి నెలకొనాలని భక్తులు ఆకాంక్షించారు.





## భద్రాద్రి రామయ్యకు స్వర్ణతులసి పూజలు



**భద్రాచలం కల్చరల్ , సెప్టెంబరు 13:**భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అర్చకులు శనివారం స్వర్ణతులసి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం రామయ్యకు పట్టాభిషేక కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.